VIGNAN PATRIKA APTEL/2024/89102
విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)



## శ్రీ సరస్వతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో...

ప్రెస్టేజ్ ఐఐటి మరియు నీట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న,...

ఒంగోలు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్...






ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలోని అంజయ్య రోడ్డులో శ్రీ సరస్వతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో భవిష్యత్ లో వైద్యులు మరియు ఇంజనీర్లను తీర్చిదిద్దే మహోతర లక్ష్యంతో ప్రారంభమైన ప్రెస్టేజ్ ఐఐటి మరియు నీట్ అకాడమీ గొప్పగా ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా మరియు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్,హుడా చైర్మన్ షేక్ రియాజ్ మరియు పలువురు ప్రముఖులు కార్యక్రమాన్ని ప్రారంభించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ తమ ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సరస్వతి విద్యాసంస్థలు ఒంగోలులో నాన్యమైన విద్యకు విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలంటే ముఖ్యంగా ఐ.ఐ.టి మరియు నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో విజయాన్ని సాధించేందుకు అత్యుత్తమ బోధనా మరియు ప్రణాళిక బద్ధమైన శిక్షణ కీలకమన్నారు. ఒంగోలు పరిసర ప్రాంత విద్యార్థులు ఐఐటి మరియు నీట్ కోచింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇప్పుడు ఒంగోలులోనే అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఈ అకాడమీ ని ప్రారంభించడం ఆనందకరమైన విషయమని విజయవాడ మరియు విశాఖపట్నం ప్రాంతాల నుండి అనుభవజ్ఞులైన లెక్చరర్స్ డిజిటల్ బోధనతో కూడిన సెంట్రలైజ్డ్ ఏసీ క్లాస్ రూమ్స్ ఆధునిక సౌకర్యాలు మరియు నాణ్యమైన విద్య విధానంతో చైర్మన్ ఏ.వి రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రెస్టేజ్ ఐఐటి మరియు నీట్ అకాడమీ ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల నమ్మకంతో ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ విద్యాసంస్థల చైర్మన్ ఏ వి రమణ రెడ్డి, డైరెక్టర్ ఏ గణేష్ రెడ్డి, ఏ గంగాధర్ రెడ్డి, డిన్స్ ప్రిన్సిపాల్ ఫ్యాకల్టీ సభ్యులు మరియు ఇతర నాన్ అకాడమిక్ సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## మరింత వేగంగా శ్రీవారి దర్శనం..
## సామాన్య భక్తులకు టీటీడీ అదిరిపోయే ఛాన్స్..




తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ భారీ గుడ్ న్యూస్ అందించింది. సామాన్య భక్తులకు మరింత వేగంగా దర్శన అవకాశం కల్పించనుంది. ఈ మేరకు టీటీడీ మరో కీలక నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. శ్రీవారి అభిషేక సేవ సమయంలో కూడా 5 వేల మంది భక్తులకు దర్శనం కల్పించేందుకు సిద్ధమైంది.తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ భారీ శుభవార్త అందించింది. ఇక నుంచి సామాన్య భక్తులకు మరింత వేగంగా స్వామివారి దర్శనం కానుంది. వేసవి సెలవుల కారణంగా తిరుమలలో రద్దీ పెరిగింది. దీంతో సామాన్య భక్తులకు వీలైనంత త్వరగా దర్శనం కల్పించేందుకు టీటీడీ అనే చర్యలు చేపడుతోంది. రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. దీని వల్ల సామాన్య భక్తులకు వేగంగా దర్శనాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సామాన్య భక్తుల కోసం టీటీడీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి కీలక ప్రకటన చేశారు.

టీటీడీ కీలక నిర్ణయం

శ్రీవారికి అభిషేక సేవ చేసే సమయంలో కూడా సామాన్య భక్తులను దర్శనానికి అనుమతించాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. దీని వల్ల రోజుకు అదనంగా మరో 15 వేల మంది దర్శించుకునే అవకాశం లభించింది. సామాన్య భక్తులకు దర్శనాల్లో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. తిరుమలలో టీటీడీ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసింది. ఈ ప్రత్యేక కేంద్రం ద్వారా ఎప్పటికప్పుడు క్యూలైన్లు, తిరుమలలోని భక్తుల రద్దీని అంచనా వేస్తోంది. దీని ద్వారా రద్దీకి అనుగుణంగా దర్శనాలు కల్పిస్తుంది. ఏఐ కమాండ్ సెంటర్ ఏర్పాటుతో దర్శనాలు మరింత వేగంగా జరుగుతున్నాయి. శ్రీవారి అభిషేక సేవ సేమయంలో 5 వేల సర్వదర్శన భక్తులకు దర్శన సౌకర్యం కల్పిస్తున్నట్లు వెంకయ్య చౌదరి స్పష్టం చేశారు.

తిరుపతిలో నెయ్యి తయారీ కేంద్రం

ప్రతి గంటకు క్యూలైన్లలోని భక్తుల రద్దీని ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అంచనా వేస్తున్నారు. దీనికి అనుగుణంగా భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు. అటు తిరుపతిలోని టీటీడీ ఎస్వీ గోశాలలో నెయ్యి తయారీ కేంద్రాన్ని నిర్మిస్న?న్నారు. అలాగే సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ కేంద్రం కూడా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం వీటి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జులై నెలాఖరుకు వీటిని పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దాదాపు 2 వేల లీటరల్ పాలను గోశాలలలో ప్రాసెస్ చేయనున్నారు. ఈ పాలను స్వామివారి కైంకర్యాల కోసం ఉపయోగించనున్నారు. ఇక నెయ్యి తయారీ ప్లాంట్ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులను త్వరలో పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రోజుకు 80 కిలోల నెయ్యి ఈ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి చయనున్నారు. దశలవారీగా 10 వేల లీటర్లకు దీని సామర్థ్యాన్ని పెంచనున్నారు.

## క్రికెట్ లవర్స్ సూపర్ గుడ్‌న్యూస్..
## SRH vs RCB మ్యాచ్ నేపథ్యంలో మెట్రో సేవలు పొడగింపు




నగరంలోని క్రికెట్ ఫ్యాన్స్‌కు హైదరాబాద్ మెట్రో సూపర్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇవాళ ఉప్పల్ స్టేడియంలో జరగనున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ సన్ రైజర్స్ హైదరబాద్ మ్యాచ్ నేపథ్యంలో మెట్రో సేవల సమయాన్ని పొడగిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం రాత్రి 12 గంటల వరకు మెట్రో సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది.నగరంలోని క్రికెట్ ఫ్యాన్స్‌కు హైదరాబాద్ మెట్రో సంస్థ అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. ఇవాళ ఐపీఎల్ 2026 భాగంగా ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ సన్‌రైజర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య చివరి మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో అభిమానులు సౌకర్యం కోసం మెట్రో సమయాన్ని పొగడిస్తున్నట్టు పేర్కొంది. మ్యాచ్ ముగిసే సరికి దాదాపు అర్ధరాత్రి అవుతుందని.. ఆ టైంలో భారీ ట్రాఫిక్‌తో పాటు జనాలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఇబ్బందు ఎదుర్కొంటారిని.. ఈ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు అర్ధరాత్రి 12 గంటల వరకు మెట్రో సేవలను అందుబాటులో ఉంచనున్నట్టు పేర్కొంది.అయితే మ్యాచ్ ముగిసిన వెంటనే ఒక్కసారిగా జనాలు మెట్రో స్టేషన్ వద్దకు వచ్చే అవకాశం ఉంది.. దీని ద్వారా టికెట్ కౌంటర్ వద్ద భారీ క్యూలైన్స్ ఏర్పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కాబట్టి మ్యాచ్ వీక్షించేందుకు మెట్రోలో వచ్చే క్రికెట్ అభిమానులు ఒకే సారి రిటర్న్ టికెట్ కూడా బుక్ చేసుకోవడం ఉత్తమం అని చెబుతున్నారు. మ్యాచ్ ముగిసిన తర్వాత ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా సురక్షితంగా,త్వరగా ఇళ్లకు చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడుతుందని.. ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినిగియోగించుకోవాలని తెలిపారు.

## నెల్లూరు రూరల్‌కూ విస్తరించిన నారాయణ నేత్ర జ్యోతి మహా యజ్ఞం

**పేదల ముంగిటకే కార్పొరేట్ వైద్యం**
**రూరల్ పరిధిలో నారాయణ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**
**55 రోజులు 7 వేలకు పైగా కంటి పరీక్షలు.**
**ఫోటోల కోసం కాదు.. నిజమైన సేవ కోసం: కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**







ఒక నిరుపేద వృద్ధురాలు చెంచమ్మ ఆవేదన నుండి పుట్టిన నారాయణ నేత్ర జ్యోతి మహా యజ్ఞం నెల్లూరు నగరంతో పాటు రూరల్ నియోజకవర్గానికి సైతం విస్తరించింది. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి నారాయణ పిలుపు మేరకు, గురువారం నాడు నెల్లూరు రూరల్ పరిధిలోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూరల్ ఎమ్మెల్యే కొటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి నారాయణ 3 కోట్ల సొంత నిధులతో ఏర్పాటు చేసిన 'నారాయణ ఆన్ వీల్స్' మొబైల్ క్లినిక్ ద్వారా.. ఇకపై వారానికి 3 రోజులు సిటీలో, 2 రోజులు రూరల్ పరిధిలో నిరుపేదల ముంగిటకే కార్పొరేట్ వైద్యాన్ని అందించనున్నారు. ముడతలు పడ్డ కళ్లల్లో సరికొత్త కాంతిని, పేదల పెదవులపై చిరునవ్వులను పూయిస్తూ ఈ మానవతా కార్యక్రమం విజయవంతంగా 55వ రోజుకు చేరుకుంది.?ఈ 55 రోజుల స్వల్ప వ్యవధిలోనే నారాయణ సేవా సంకల్పం సరికొత్త రికార్డులను సృష్టించింది. ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 7,116 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 4,025 మందికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. అలాగే చూపు కోల్పోయే ప్రమాదంలో ఉన్న 150 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి సర్జరీలు పూర్తి చేసి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. దీనితో పాటు, నారాయణ దంత సురక్ష ద్వారా మరో 4,646 మందికి ఉచితంగా దంత చికిత్సలు అందించి, నెల్లూరు సిటీ, రూరల్ ప్రజల గుండెల్లో మంత్రి నారాయణ ,స్థానిక టీడీపీ నేతలు చెరగని ముద్ర వేసుకున్నారు..ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోటరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న నారాయణ నేత్రజ్యోతి ,నారాయణ దంత సురక్ష సేవలను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు రూరల్ నియోజకవర్గానికి కూడా విస్తరించినట్లు తెలిపారు. "నారాయణ నేత్ర జ్యోతి నారాయణ దంత సురక్ష కార్యక్రమాలను ప్రతి వారం గురువారం, శుక్రవారం రోజుల్లో రూరల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించబోతున్నామని ప్రకటించారు. ఇవి కేవలం నామమాత్రపు పరీక్షల శిబిరాలు కావని, ఇక్కడ పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడంతో పాటు, అవసరమైన వారికి ఏడాది పాటు నారాయణ హాస్పిటల్‌లో ఉచితంగా తదుపరి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. కేవలం ఫోటోల కోసం కాకుండా ప్రజలకు నిజమైన సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టిన మంత్రి నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, కూటమి నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ఈ శిబిరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు సుధా,రఫీ,ూ+వీ శేఖర్ రెడ్డి , సురేంద్ర బాబు మరియు 26 డివిజన్ కార్పొరేటర్ అరవ శ్రీనివాసులు, వార్డ్ ప్రెసిడెంట్ గుండాల రవి ? క్లస్టర్ గంగాధర్,గ్రూప్ క్లస్టర్ రాఘవేంద్ర రావు నాయకులు?గుండాల మస్తాన్ , ?శ్రీకొలను శ్రీనివాసులు రెడ్డి,?ప్రభాకర్ రెడ్డి,?ఎస్.కె. సలీమ్,?సులోచన, ?సంధ్య,?పసల హరికృష్ణ,?ఎస్.కె. షాలి,తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ప్రధాని మోదీ దిశానిర్దేశం.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం!



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి అత్యంత కీలక సమావేశం జరిగింది. తన ఐదు దేశాల పర్యటన ముగించుకుని గురువారం ఢిల్లీకి తిరిగి వచ్చిన వెంటనే ప్రధాని ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. దాదాపు నాలుగున్నర గంటల పాటు అర్ధరాత్రి వరకు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో దేశ ఆర్థిక పరిస్థితులు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వ విధివిధానాలపై ప్రధాని మోదీ కేంద్రమంత్రులకు కీలక మార్గదర్శకత్వం చేశారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి అత్యంత కీలక సమావేశం జరిగింది. తన ఐదు దేశాల పర్యటన ముగించుకుని గురువారం ఢిల్లీకి తిరిగి వచ్చిన వెంటనే ప్రధాని ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. దాదాపు నాలుగున్నర గంటల పాటు అర్ధరాత్రి వరకు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో దేశ ఆర్థిక పరిస్థితులు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వ విధివిధానాలపై ప్రధాని మోదీ కేంద్రమంత్రులకు కీలక మార్గదర్శకత్వం చేశారు. "2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని (వికసిత్ భారత్) నిర్మించడం అనేది కేవలం ఒక నినాదం కాదు.. అది మన ప్రభుత్వ నిబద్ధత" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం భారత్‌కు ఉన్న సానుకూల వాతావరణాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గవర్నెన్స్‌లో సరళత, సమర్థత, ఉత్పాదకతను పెంచాలని, తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాలను సాధించేలా పని సంస్కృతిని మెరుగుపరుచుకోవాలని మంత్రులను ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయాలు వేగంగా తీసుకోవాలని, ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకూడదని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. వివాదాలకు దూరంగా ఉంటూ తమ పనిపైనే దృష్టి పెట్టాలని మంత్రులకు సూచించారు. "మన ప్రభుత్వం 2014 నుండి అధికారంలో ఉంది, ఇప్పుడు 2026 నడుస్తోంది. కాబట్టి గతించిన కాలం గురించి కాకుండా, భవిష్యత్తులో మనం ఏం చేయగలమనే దానిపైనే దృష్టి పెట్టాలి" అని మోదీ అన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, పనితీరు అంచనాల్లో వెనుకబడిన శాఖలు వెంటనే తప్పులను సరిదిద్దుకోవాలని ఆదేశించారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, వాటి వల్ల ముడి చమురు సరఫరాపై పడుతున్న ప్రభావం, ఇంధన భద్రత, ధరల పెరుగుదల వంటి అంశాలపై కేబినెట్ లో సుదీర్ఘంగా చర్చించారు. ద్రవ్యోల్బణ నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, అలాగే కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు (మూడో పర్యాయంలో రెండేళ్లు) పూర్తయిన సందర్భంగా సాధించిన విజయాలు, సంస్కరణలను ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించాలని మంత్రులను కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయం, అడవులు, కార్మిక, రోడ్డు రవాణా, కార్పొరేట్ అఫైర్స్, విదేశీ వ్యవహారాలు, వాణిజ్యం, విద్యుత్ వంటి తొమ్మిది కీలక మంత్రిత్వ శాఖల పనితీరు, సంస్కరణలపై కార్యదర్శులు ప్రధానికి ప్రజెంటేషన్లు ఇచ్చారు. మంత్రులలో కేవలం విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మాత్రమే ప్రధాని ఇటీవలి 5 దేశాల పర్యటన విజయాలు, ప్రపంచ దేశాల స్పందన, భారతదేశానికి దాని ప్రాముఖ్యతపై సవివరమైన ప్రజెంటేషన్‌ను కేబినెట్‌కు వివరించారు. ప్రజల జీవన సౌలభ్యాన్ని (ఈజ్ ఆఫ్ లివింగ్) పెంపొందించడమే లక్ష్యంగా మంత్రులంతా బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రధాని మోదీ ముగించారు.

## 'నేను వెళ్ళినా, వెళ్ళకపోయినా నన్ను చంపేస్తారు..' తన కొడుకు పెళ్లిపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు!



ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నడుస్తున్న నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహంపై చేసిన వ్యాఖ్యలు అప్పట్లో అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. వైట్ హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన ట్రంప్, తనదైన శైలిలో చమత్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నడుస్తున్న నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహంపై చేసిన వ్యాఖ్యలు అప్పట్లో అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. వైట్ హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన ట్రంప్, తనదైన శైలిలో చమత్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ నుండి నిరంతరం భద్రతాపరమైన ముప్పులు, హెచ్చరికలు వస్తున్నాయి. ఇటువంటి అత్యంత కీలకమైన, సున్నితమైన సమయంలో ఒక దేశ అధ్యక్షుడిగా ట్రంప్ వైట్ హౌస్‌లోనే ఉండి పరిస్థితులను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆయన ఆ బాధ్యతలను పక్కనబెట్టి, తన కుమారుడి పెళ్లికి హాజరైతే.. "దేశం ఇంత సంక్షోభంలో ఉంటే, అధ్యక్షుడు బాధ్యతారాహిత్యంగా వేడుకల్లో పాల్గొంటున్నాడు" అని మీడియా, విపక్షాలు ఆయనపై తీవ్ర విమర్శలు గుప్పిస్తాయని ట్రంప్ అన్నారు. అదే సమయంలో, విమర్శలకు భయపడి ఆయన పెళ్లికి వెళ్లకుండా వైట్ హౌస్‌లోనే ఉండిపోతే.. "సొంత కొడుకు పెళ్లికి కూడా వెళ్లలేని కఠిన హృదయుడు" అని కుటుంబ సభ్యులు లేదా ప్రజలు అనుకునే ప్రమాదం ఉంది. అందుకే నేను పెళ్లికి వెళ్తే.. మీడియా నన్ను విమర్శలతో చంపేస్తుంది, వెళ్లకపోతే ఇంట్లో వాళ్లు చంపేస్తారు" అంటూ తనదైన శైలిలో చమత్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుతం ట్రంప్ వ్యాఖ్యానించడం వెనుక ఉన్న అసలు అర్థం ఇదే. రాజకీయ రచ్చకు, కుటుంబ బాధ్యతలకు మధ్య నలిగిపోతున్న ఒక తండ్రి, దేశాధ్యక్షుడి స్థితిని ఆయన తనదైన హాస్య చతురతతో వ్యంగ్యంగా వ్యక్తపరిచారు. ఈ వ్యాఖ్యలు ఇరాన్ ఉద్రిక్తతల తీవ్రతను, అమెరికా అధ్యక్షుడిపై ఉండే ఒత్తిడిని స్పష్టం చేస్తున్నాయి.

## భలే ఛాన్స్ లే..! ఆరు దశాబ్దాల కల.. విజయ్ 'చేయూత'తో నెరవేరిన వేళ!



తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం.. 59 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కేబినెట్‌లోకి వచ్చింది. ఆరు దశాబ్దాల నుంచి నెలకొన్న నిరీక్షణ ఇప్పట్లో సాధ్యవయివుతుంది అని కాంగ్రెస్ కూడా అనుకోలేదు. ఇన్నాళ్లు అధికారంలో ఉన్న పార్టీతో మిత్రపక్షంగా ఉన్నా కూడా కేబినెట్‌లో చోటు దక్కని కాంగ్రెస్ కు ఇప్పుడు అనూహ్యంగా మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇంతకీ అంత సుదీర్ఘమైన గ్యాప్ ఎందుకొచ్చింది..తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం.. 59 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కేబినెట్‌లోకి వచ్చింది. ఆరు దశాబ్దాల నుంచి నెలకొన్న నిరీక్షణ ఇప్పట్లో సాధ్యమవుతుంది అని కాంగ్రెస్ కూడా అనుకోలేదు. ఇన్నాళ్లు అధికారంలో ఉన్న పార్టీతో మిత్రపక్షంగా ఉన్నా కూడా కేబినెట్‌లో చోటు దక్కని కాంగ్రెస్ కు ఇప్పుడు అనూహ్యంగా మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇంతకీ అంత సుదీర్ఘమైన గ్యాప్ ఎందుకొచ్చింది.. తమిళనాడులో అంతకుముందు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెస్ చాలా కాలం ప్రభుత్వాలు ఏర్పాటు చేసి పాలించింది. 1967లో ద్రవిడ వాద సిద్ధాంతాలతో ఏర్పాటైన డీఎంకే పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పటినుంచి కాంగ్రెస్ ఇప్పటివరకు ఒక్కసారి కూడా అధికారంలోకి వచ్చే పరిస్థితి కాదు కదా సొంతంగా పోటీ చేసే సాహసం కూడా చేయలేని పరిస్థితి. అయితే డీఎంకే తో కలిసి సుదీర్ఘకాలం మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అధికారంలో డీఎంకే కూటమి ఉన్న కూడా మంత్రివర్గంలో పనిచేసే అవకాశం దక్కలేదు. దాదాపు 59 సంవత్సరాల పాటు ఇటు డీఎంకే కాకపోతే అన్నాడీఎంకేతో మిత్రపక్షంగా మెలిగిన తమిళనాడులో కాంగ్రెస్ కు ప్రభుత్వంలో భాగస్వామ్యం మాత్రం దక్కలేదు. ఆరు దశాబ్దాలలో డీఎంకేతోనే కాంగ్రెస్ పార్టీ ఎక్కువ రోజులు ప్రయాణం చేసింది. కేంద్రంలో కాంగ్రెస్ మిత్రపక్షంగా ఉన్న డీఎంకే కేంద్ర మంత్రివర్గంలో మాత్రం పదవులు తీసుకుంది. కానీ రాష్ట్రానికి వచ్చేసరికి మాత్రం మంత్రివర్గంలో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వలేదు. మిత్రపక్షంగా మిగిలిపోయిన కాంగ్రెస్ పార్టీ ద్రవిడ పార్టీలను గట్టిగా మంత్రి పదవులు అడిగే సాహసం కూడా చేయలేకపోయింది. విజయ్ పార్టీ స్థాపించాక కాంగ్రెస్ పార్టీకి అలాగే తమిళ పార్టీలకు ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. తనతో కలిసి వచ్చే పార్టీలకు అధికార భాగస్వామి కల్పిస్తామని క్యాబినెట్లో మంత్రి పదవులు ఇస్తామని ఆఫర్ చేశారు. అయితే తమిళ పార్టీలు విజయ్ ఆఫర్ ను సీరియస్ గా తీసుకోలేదు. కాంగ్రెస్ పార్టీ మాత్రం విజయ ఆఫర్ కు అట్రాక్ట్ అయ్యింది. ఎన్నికలకు ముందే విజయ్ పొత్తు కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రయత్నాలు చేసింది. కాంగ్రెస్ అధిష్టానంతో కూడా చర్చలు జరిపిన అప్పట్లో అది సాధ్యపడలేదు. ఎన్నికల ఫలితాల తర్వాత నంబర్ గేమ్ లో భాగంగా కాంగ్రెస్ అవసరం ఏర్పడడంతో మంత్రివర్గంలో చోటు కల్పిస్తామన్న ముందే విజయ్ ఇచ్చిన ఆఫర్ ఈ విధంగా కలిసి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు గెలుపొందగా వారిలో ఇద్దరికీ మంత్రివర్గంలో అధిష్టానం ఆకాశం కల్పించింది. రాజేష్ కుమార్, పి విశ్వనాథన్ లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.. దీంతో 59 ఏళ్ల తర్వాత అది కూడా విజయ్ ఇచ్చిన అవకాశంతో కాంగ్రెస్ తమిళనాడు కేబినెట్ లోకి అడుగుపెట్టగలిగింది.

Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,